గరిమెళ్ల వెంకట సీతారాం

# విషవలయం





సాలెగూడులాంటి గవర్నమెంటు యంత్రాంగంలో రామారావ్ ఒకప్పుడు యల్. డీ. సీ. గా జాయిన్ అయ్యాడు. కూర్చున్న కుర్చీ వదలక ఇన్నేళ్ళు గవర్నమెంటునే అసలు భార్యగా భావించుకుని, రాత్రి అనక, పగలనక, సెలవు రోజుల్లో కూడా పని చేసి, ఇప్పుడు సెక్షన్ హెడ్‌గా పని చేస్తున్నాడు.


గవర్నమెంటులో గుమాస్తా జీవితం అందరికీ తెలిసిందే. గవర్నమెంటు వ్యవహారాలుకూడా అందరికీ తెలిసినవే. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే గవర్నమెంటు నడిచే విధానం పూర్తిగా ఆకళింపు చేసుకున్నాడు రామారావ్. ఒక్క జీతం మీదనే ఆధారపడితే తన్ని దేవుడు కూడా రక్షించలేడని గ్రహించడానికి రామారావ్‌కి ఎంతో కాలం పట్టలేదు. బతకటంలో పాఠాలు మొదలెట్టాడు. వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకుని మంచి సీట్స్‌లో వేయించుకున్నాడు. ఈ ఇరవై ఏళ్ళలో అదీ ఇదీ అంటూ కొంత డబ్బు చేసుకున్నాడు.

ఇంత కాలం సిటీస్‌లో అద్దె కొంపల్లో నానా యాతనలు పడ్డ రామారావ్‌కి ఒక చిన్న స్థలం కొనుక్కుని, అందులో ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలన్న కోరిక కలగటంలో పెద్ద ఆశ్చర్య పడవలసిన పని లేదు. గవర్నమెంటు ఆఫీసులో ఫైళ్ళలా కాకుండా, రామారావ్ మెదడు ఆలోచన పరుగులు పెట్టింది. తన పల్లెటూరిలో శిథిలావస్థలో ఉన్న ఒక కొంపనీ, మెట్టగా తయారైన ఒక అర ఎకరం భూమినీ అమ్మివేశాడు. సిటీలో ఒక స్థలం కుదుర్చు

స్తనములతో పాలు
ఇవ్వటానికి ఇష్టం లేదా?
ఇది దోషంగా భావించ
నవసరం లేదు.



పూప్‌సీ
పిల్లలకు అతి
అవశ్యకమైనటువంటి
స్వాభావికమైన
ఆనందాన్ని ఇస్తుంది.




మీరు ఏమాత్రం తీరికలేని పనిచేస్తుంట
వచ్చును. లేదా మీ శరీర సౌష్ఠవం అతి
జాగ్రత్తగా కాపాడుకోవాలనుకోవచ్చును.
స్తన్యములతో పాలు ఇచ్చే ఆలోచన
మీ మనస్సుకి నచ్చక పోవచ్చును.

దిగులు చెందకండి. దీనికి తరుణోపాయం
పూప్‌సి ఫీడర్. అది మీరు పిల్లలకి ఇచ్చే
ప్రేమని రక్షణని ఇస్తుంది.


హాయిగా మృదువుగా చప్పరించుతూ
సుఖముగా పాలు త్రాగుటకు కావలసిన
విధంగా మృదువైనది పూప్‌సీ నిప్పుల్.
తను మోతాదులో పాలు వచ్చేటట్లు చేసి
ప్రత్యేకంగా తయారు చేయబడ్డది.
పిల్లలు వారి పాల కోసం బాధపడనవసరం
లేదు. పాలు త్రాగునపుడు ఏవిధమైన

కష్టముండదు—పాలు త్రాగిన తరువాత
వారు ఏమాత్రం అలసిపోరు.

గనుక మీ పిల్లలకు పాలు పూప్‌సితో
ఇవ్వండి. మరి మీరు నిశ్చింతగా ఉండండి.
మీ పిల్లలు స్తనములతో పాలు త్రాగినంత
ఆనందంగా ఉంటారు.

మీ వద్ద వారి జీవన ప్రమాణం ఉన్నది.

# పూప్-సీ®



భారత దేశంలో అత్యధికంగా
అమ్ముడుతున్న ఫీడర్స్
మరియు నిప్పుల్స్

INNOVATION/BLD/TEL/17

కని రిజిస్ట్రేషన్ చేయించుకోటానికి రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళాడు.

రిజిస్ట్రేషన్ ఫీజు నాలుగు వందలైతే రిజిస్ట్రారు ఆఫీసు గుమాస్తా ఎనిమిది వందలు అడగడంతో 'అదేమిటి?' అని ఆశ్చర్యంగా చూశాడు రామారావ్.

"అదంతే నండీ! అంతకి అంత మామూలేనండి. ఇందులో అందరికి షేరేనండి!" అని రిజిస్ట్రారు గోపాలరావ్ వైపు చూపించాడు. ఇది ఎంతవరకు నిజమో తెలుసుకుందామని రామారావ్ అక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న మిగతా పార్టీలని అడిగి, అది అంతేనని తెలుసుకుని తను కూడా అలానే రిజిస్ట్రేషన్ కానిచ్చేడు.

రోజూ ఇన్ని రిజిస్ట్రేషన్స్ తన చేతుల మీదుగా జరిపిస్తున్న రిజిస్ట్రారు గోపాలరావుకికూడా ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలన్న ఆలోచన కలగటంతో, ఇల్లు ప్లాను వేయించి మ్యునిసిపల్ ఆఫీసుకు వెళ్ళాడు ప్లాను అప్రూవల్ పొందటానికి.

ప్లాను సరిగ్గా చూడకుండానే విసిరి కొట్టేశాడు మ్యునిసిపల్ టౌన్ సూపర్‌వైజర్ కోటేశ్వరరావు. విస్తుపోయాడు రిజిస్ట్రారు గోపాలరావు.

"డబ్బు కలిసొస్తుందని అడ్డమైన వాళ్ళ చేత ప్లాన్లు గీయించేస్తారు. మా కొంపలు ముంచటానికి" బయటికే విసుక్కున్నాడు కోటేశ్వరరావు.

"దీనిలో తప్పేమిటో చెబితే సరిదిద్దిస్తా"నని ప్రాధేయపడుతున్నట్టు అడిగాడు రిజిస్ట్రారు గోపాలరావు.

"మేం చెప్పట మేమిటండి. మీకు తెలియదూ? నాలుగు డబ్బులు చేసుకోవటం, ఇల్లు కట్టెయ్యడానికి సిద్ధపడటం తెలుసు. మ్యునిసిపల్ రూలు మాత్రం తెలుసుకో నక్కరలేదా?"

"అదేదో మీరు సెలవిస్తే."

"అయితే వినండి. ఇంటికి ముందు భాగంలో పదిహేను గజాలు, మిగతా మూడు పక్కల చెరో ఐదు గజాల స్థలం విడిచి మిగతా స్థలంలోనే ఇల్లు కట్టాలి. తెలిసిందా?" తనకు రిజిస్ట్రారు అని తెలిస్తే కోటేశ్వరరావు ఇంకొంచెం నెమ్మదిగా మాట్లాడే వాడేమో.

"తీసుకున్న జాగా మూడు వందలైతే, అందులో ఒక వంద గజాలు జాగా రూల్సు ప్రకారం ఖాళీగా వదిలేస్తే ఇక మిగిలిందేమిటి?" రిజిస్ట్రారు గోపాలరావు అమాయక ప్రశ్న.

"అదంతేనండి. అవి రూల్సు."

"కాని ఈ ప్లాను రెండు వందల గజాల్లో ఉండదండి."

"ఉండకపోతే కొన్ని గదులు తీసి పారెయ్యండి. మాకు తెలియక అడుగుతాను. మనుష్యులకే ఇల్లు లేక పోతుంటే ఆ దేముడి గది ఎందుకు బాబూ"

"అలా అనెయ్యకండి కోటేశ్వరరావుగారూ. నా బోటి వాళ్ళకి వేరే దేముడి గది లేకపోతే నమ్మల్ని బతకనీయరు. మీరు కనికరించి ఏదోలా ప్యాస్ చేయిస్తే మీ ఋణం ఉంచుకోను."

"అబ్బబ్బ. ఏమిటండి. మీరు చెప్పిందే చెబుతుంటారు. ఇవతల వాళ్ళని అండర్‌స్టాండుచేసుకోరేంటి."

"అండర్‌స్టాండ్-కేముందండి. మీరెలా చెబితే అలాగే నడుచుకుంటాం."

"ఇవి రూల్సు అంటే వినరు కదా. కాళ్ళూ చేతులూ పట్టుకుంటారు. అక్కడకు మేమేదో అడ్డాలు పెట్టుతున్నట్టుగ."

"అలా క్కాదు. దీనికి మీరే ఏదో ఉపాయం కనిపెట్టాలి. చెప్పాంగా, మీ ఋణం ఉంచుకోమని."

"అయితే ఒక పని చెయ్యండి. సాయంకాలం ఆఫీసు టయిమయాక రండి. ఏం నిలవుతుందో చూస్తాను. ఇక్కడ సంగతులు మీకు చెబితే కాని అర్థం కావు. ఇది ఖర్చుతో పని. అందరిని ఒప్పించాలంటె కనీసం మూడువేలైనా అవుతుంది."

* • •

పై మ్యునిసిపల్ సూపర్‌వైజర్ కోటేశ్వరరావు ఒక్కగానొక్క కొడుక్కి ఉన్న పళంగా కడుపులో నొప్పి బయల్దేరింది. తన వీధిలోనే ఉన్న డాక్టరుకు చూపిస్తే అది ఎపెండిసైటిస్ అని, వెంటనే ఆపరేషన్ చేయించకపోతే ప్రాణానికే అపాయమని, డాక్టర్ గోవిందరావుగారిని కలియమని సలహా ఇచ్చేడు. కోటేశ్వరరావు కొడుకును తీసుకుని డాక్టర్ గోవిందరావు దగ్గరకు వెళితే కే. జి. యచ్. లో బెడ్సు ఖాళీ లేవని కసిరి కొట్టేశాడు. డాక్టరు గోవిందరావు. దిగాలు పడి ఏం చెయ్యాలో తెలియక వరండాలో పచార్లు చేస్తున్న కోటేశ్వరరావు దగ్గరకు కంపౌండరు వచ్చి అన్నాడు "మరేం గాభరా పడకు. అంతా న్యాయంగా జరుగుతుందిలే. ఒక్క నూరు రూపాయలు చేతిలో పట్టుకోండి. బెడ్ లేదు అది చేసి డాక్టర్ని ఒప్పించి, ఎవరినైనా కిందికి దింపించేసి బెడ్ ఖాళీ చేయిస్తాలే ఈ లోగ."

• • •

డాక్టరు గోవిందరావు ముగ్గురి సంతానంలో పెద్దవాడు రత్నాకరం. రత్నాకరం స్కైజులో తండ్రి అంత వాడయ్యాడు కాని విద్య మాత్రం సరిగ్గా అబ్బలేదు. కొడుకుని డాక్టరుగా చేసి, నర్సు, కంపౌండరుతో సహా క్లినిక్కుని, తన బిజినెస్‌ని హేండోవర్ చేసి తను విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ గోవిందరావు కోరిక. కుమార రత్నం యమ్. బి. బి. యస్. ఎన్ట్రెన్సు పరీక్షకు మూడుసార్లు సెప్లి ఎపియర్ అయి ముద్దుగా ఫెయిల్ అయితే నాలుగోసారి అడ్డదార్లో కొడుక్కి సీటు తెప్పించుకున్నాడు డాక్టరు గోవిందరావు. కాని ఆ సంతోష మెంతో కాలం ఆగలేదు. కుమారరత్నానికన్నా ఎక్కువ మార్కులు వచ్చి, సీటు రాని ఒక అభాగ్యుడు ఎవరి సలహా మీదనో కోర్టుకు వెళ్ళి దావా వేసి రత్నాకరం అడ్డదార్లో తెప్పించుకున్న యమ్. బి.బి. యస్. సీటుని కేన్సిల్ చేయించాడు. అయితే డాక్టరు గోవిందరావు మాత్రం నిరాశ చెందక, ఏభై వేలు డొనేషన్ కట్టి ప్రయివేటు మెడికల్ కాలేజీలో కొడుకుని జాయిన్ చేశాడు.

• • •

మన దేశంలో పొలిటిషియన్స్‌కి ఏం క్వాలిఫికేషన్ అక్కర్లేదు. వారు ఏ పనైనా చెయ్యగలరు. దేశానికి సంబంధించిన ఏ సమస్య మీదనైనా మాట్లాడగలరు. ఏదైనా సమస్యని ఏ విధంగా పరిష్కరించాలన్నది తమకు తామే నిర్ణయించుకుంటారు. సమస్యలను వీథుల్లోకి లాగడానికి కూడా జంకరు. అన్నీ న్యాయంగా జరిగి పోతున్నప్పుడు వాళ్ళకింకేం పని లేక ముఖ్యంగా డొనేషన్ కాలేజీల మీద దుష్ప్రచారం లేపారు. గవర్నమెంటు వాటిని బహిష్కరించాలని ఆందోళన ప్రారంభించారు. ఈ ఉద్యమం బలం పుంజుకుంది. రత్నాకరం జాయిన్ అయిన డొనేషన్ కాలేజీ ఛెయిర్మన్ సుబ్బారెడ్డి ఉఖండుడు. తన జీవితంలో ఇలాంటి ఉద్యమాలు అనేకం చూశాడు. అటుకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు. వెంటనే నాలుగు లక్షల వంద రూపాయల నోట్లు బ్రీఫ్ కేసులో పెట్టుకుని రాజధాని నగరం చేరుకున్నాడు.

• • •

మధ్యంతర ఎలక్షన్స్ : ముమ్మాటికి లోపాయికారి వార్త. మంత్రివర్యులు కృష్ణంరాజుగారు తికమక పడ్డారు. ఏం చెయ్యాలో తెలియడం లేదు. సహజమే కదా ఈ ఓటర్లని నమ్మమని ఎవడు చెప్పాడు. అంతరిత్యమైన ఇంగ్లీషు చదువు లేక పోయినప్పటికి మొండబట్ల కులం స్ఫూర్తి కరణీకం చేశాడు కాబట్టి పల్లె పొలిటిక్స్‌లో బాగా తర్ఫీదు పొంది పల్లె నుండి పట్నానికి, తరవాత రాజధాని నగరానికి మకాం మార్చి, మంత్రిగా జీవితం ముగించాలన్న ధ్యేయాన్ని పెట్టుకుని అంచెలంచెల మీద దీక్షతో, పట్టుదలతో ఇప్పటికి ఈ మంత్రి పదవి చేపట్టే సరికి తల ప్రాణం తోకకు వచ్చింది. హమ్మయ్య, ఇంక పరవాలేదు అని అనుకుంటుండగా పిడుగు లాంటి ఎన్నికల వార్త బయలుదేరింది. ఓటరుగాడు మొగుడు అయి కూర్చోబోతున్న రోజులు వస్తాయి. బాబూ, నాయనా అని పదవి, అన్నీ మరిచిపోయి, వాడి కాళ్ళు పట్టుకుందామంటే, ఏ ముఖం పెట్టుకుని వెళ్ళగలడు ఓటర్ల దగ్గరికి. తను మంత్రి అయ్యాక ఒక్కసారైనా వాళ్ళ ముఖం చూడలేదు. ఒకటి రెండు సార్లు వెళదామనే అనుకున్నాడు. కానీ రాజధాని నగరం విడిచి పెట్టేస్తే ఇంకేమైనా ఉందా? ఈ పొలిటిషియన్స్ జాతి అటువంటిది. ఎదురు దెబ్బ కొట్టేవారు ఎంతోమంది ఉంటారు. తను ముఖ్యమంత్రిగార్ని విడకుండా అలా అంటి పెట్టుకుని తిరుగుతున్నాడు కాబట్టి తన పదవికి ఏ ధోకా లేకుండా సాగిపోతున్నది. ఈ సాధక బాధకాలన్నీ ఓటర్లకేమిటి అర్థమవుతాయి? ఓట్లు తెచ్చుకున్న పల్లెలో వెళ్ళి కూర్చుంటే మంత్రి పదవి గోవిందా అయిపోతుంది. ఇప్పుడు చెప్పా చెయ్యకుండా ఎన్నిక లొచ్చేస్తున్నాయి. ఎన్నికల్లో అడ్డమైన గాడిదల కాళ్ళూ పట్టుకోవాలి ఎవరూ చూడకుండా. అలా పట్టుకున్నా, అవి ఒక తన్ను తన్నవని ఏమిటి గ్యారంటీ? వెధవది. ఇప్పుడు ఓటర్లు మరీ మితిమీరి పోతున్నారు. ఎంతటి గొప్పవాడినైనా ఊపుని ఊదేస్తున్నారు. అలాటప్పుడు తన లాంటి వాళ్ళు ఒక లెక్కా వాళ్ళకు.

మంత్రివర్యులు కృష్ణంరాజుగార్కి ఏం తోచ లేదు. బుర్ర వేడెక్కి పోయి పిచ్చెత్తి పోతున్నది విన్నప్పటినుండి. ఇంట్లో అందరితో మీద కస్సు బుస్సులాడుతున్నాడు. ఇంట్లోంచి బయటకు వచ్చాడు. బయట ఉన్న వాళ్ళందరూ మౌనగాళ్ళలా కన బడ్డారు. ఇంట్లోకి వెళ్ళాడు. ఇంట్లో వాళ్ళూ అలానే ఉన్నారు. ఎన్నికల టయిములో కట్టుకున్న పెళ్ళాన్నికూడా నమ్మడానికి వీల్లేదు. గబగబా గాభరాగా అటూ ఇటూ హాలులో పచార్లు చేసేడు. సూమహాలు సమయాల్లో అవతల వాళ్ళ బుర్రలను మార్చగలిగే తన బుర్ర ఇప్పుడు అసలు పని చెయ్యటం లేదు. టేబుల్ డ్రాయరు తీసి సిగరెట్ పెట్టె కోసం లోపల చెయ్యి పెడితే, గంట క్రితం డొనేషన్ కాలేజీ ఛెయిర్మన్ సుబ్బారెడ్డి ఇచ్చి వెళ్ళిన నాలుగు లక్షల రూపాయల నోట్లు ముద్దుగా పలకరించాయి. సిగరెట్టు సంగతి మరిచిపోయారు మంత్రివర్యులు. కుర్చీలో కూర్చుని నోట్ల కట్టలను బయటకు తీసి మరోసారి చూసుకున్నాడు. అవును, నిజంగా అవన్నీ నోట్ల కట్టలే. ఇక ఫరవాలేదు. ఈ సారికూడా మంత్రి పదవి ఖాయం అని తృప్తిగా కళ్ళు మూసుకున్నాడు, మాజీ మంత్రి కాబోయి మంత్రిగా అలంకరించబోతున్న సదరు మంత్రివర్యులు కృష్ణంరాజుగారు. *



ముక్కు తీరు — ఫోటో — బి. పి. రెడ్డి